ఆర్ ఎస్ ఎస్ x భారతదేశం

# గొడ్డు మాంస రాజకీయం
# మత విద్వేష వ్యూహం


రచన

**బృందాకరత్**

**ఇంద్రజిత్ సింగ్**

**డా॥ షియోదత్**

అనువాదం

**డా॥ శమంతక మణి**



## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ

TITLE : The RSS and its "Beef Politics"

ప్రథమ ముద్రణ : మే, 2016

వెల : ₹. 10/-

ప్రతులకు

PSBH

ప్రజాశక్తి బుక్‌హౌస్

27-1-64, కారల్‌మార్క్స్ రోడ్,

విజయవాడ -520 002, ఫోన్ : 0866 - 2577533.

బ్రాంచీలు

విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు,

ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ

website : www.psbh.in

psbhap@gmail.com

121259

## విషయసూచిక


❖ ప్రవేశిక

**బృందాకరత్** 5

❖ ఆర్.ఎస్.ఎస్ గొడ్డుమాంసం రాజకీయం

**బృందాకరత్** *9*

❖ ఆర్‌ఎస్‌ఎస్ మరియు "దేశీయ" ఆవు

*ఇంద్రజిత్ సింగ్* *20*

❖ ప్రాచీన భారతదేశంలో గోవు

*డా॥ షియోదత్* *26*

# ప్రవేశిక

భారతదేశ వ్యతిరేకి ఆరెస్సెస్ అన్న శీర్షికన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆరు లఘు గ్రంథాలను ప్రచురించింది.

ప్రముఖ మేధావులు, రాజకీయ నాయకులు తదితరుల రచనలతో యీ లఘు గ్రంథాలు కూడి వున్నాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించిన నాటినుండి నేటి వరకు అది నిర్వహించిన, నిర్వహిస్తున్న తిరోగమన, విచ్ఛిన్నకర పాత్రను యీ లఘు గ్రంథాలు సాకల్యంగా వివరిస్తున్నాయి.

ఇవి: 1) ఖాకీనిక్కర్లు కాషాయధ్వజాలు 2) ఆర్.ఎస్.ఎస్. సైద్ధాంతిక కపటత్వం 3) గొడ్డు మాంస రాజకీయం మత విద్వేష వ్యూహం 4) ఆర్.ఎస్.ఎస్, బిజెపి ఆధ్వర్యంలో నయా ఉదారవాద విధానాలు 5) చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలపై బిజెపి దాడి 6) రాజ్యాంగ దినం, అసహనాలపై పార్లమెంటులో చర్చ అన్న అంశాలపై 2015 నవంబరులో పార్లమెంటులో చర్చ సందర్భంగా రాజ్యసభ, లోకసభల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మహమ్మద్ సలీంలు చేసిన ప్రసంగాలు.

ఈ లఘు పుస్తకాలలోని వ్యాసాలలో వుదహరించిన అనేక వుటంకింపులు ప్రధానంగా ఆరెస్సెస్ స్థాపకులు, ప్రత్యేకించి రెండవ సర్‌సంఘ్‌చాలక్ అయిన ఎం.ఎస్. గోల్వాల్కర్ రచనల నుండి యిచ్చినవేనన్న విషయాన్ని గుర్తుంచు కోవాలి. ఆరెస్సెస్ చేపట్టే సమకాలీన కార్యకలాపాలకూ ఆ రచనలకు సంబంధమేమిటని ఎవరైనా ప్రశ్నించవచ్చు. ఈ రచనలే యిప్పటికీ ఆరెస్సెస్ భావజాలానికి ఆకరంగానూ,

దాని ప్రాపంచిక దృక్పథాన్నీ, కార్యాచరణనూ నిర్దేశించేవిగానూ వున్నాయి. మనము లేదా మన జాతీయతా నిర్వచనము, పాంచజన్యం అన్న గ్రంథాలను గోల్వాల్కర్ రచించి ముప్పాతిక సంవత్సరాల కాలం గడచి వుండవచ్చు. అయినప్పటికీ హిందువుల కోసమే హిందూస్థాన్ అంటూ ప్రస్తుత ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్‌తో సహా ఆయనకు ముందున్న ఆరెస్సెస్ అధినేతలు చేసిన విషపూరిత వ్యాఖ్యలన్నీ వీటి ఆధారంగానే పుట్టుకు వచ్చాయి. గడచిన యీ అన్ని సంవత్సరాలలో ఆరెస్సెస్‌గానీ, లేదా, దాని రాజకీయ అవతారమైన బిజెపీగానీ ఆరెస్సెస్ స్థాపకులు రూపుదిద్దిన యే ఒక్క సూత్రాన్నయినా తిరస్కరించే సంగతి అలావుంచితే కనీసం వాటినుంచి విడగొట్టుకున్నట్లు చూపించే ఒక్క ప్రకటనగానీ, ప్రచురణగానీ లేనేలేదు. తద్విరుద్ధంగా ప్రస్తుత ప్రధాన మంత్రి తన పుస్తకంలో గోల్వాల్కర్ జీవితాన్ని గురించి రాస్తూ ఆయనను 'కాంతి పుంజం' అనీ, తనకు స్ఫూర్తినిచ్చిన వారిలో ఒకరనీ పేర్కొన్నారు. కనుక యీ లఘు గ్రంథాలలో వుదహరించిన వుటంకింపులు ఆరెస్సెస్ భావజాలాన్ని వివరిస్తాయి. కొన్ని పునరుల్లేఖనాలు వుంటాయి, ఇవన్నీకూడా విదేశీ ఫాసిస్టులైన హిట్లర్ నాజీల నుంచీ, ముసోలినీ బ్లాక్‌షర్ట్‌ల నుంచీ స్ఫూర్తి పొందినవే, ఆరెస్సెస్ 'మౌలికతను'అవగాహన చేసుకోవటానికివి వుపయోగ పడతాయి.

ఆరెస్సెస్ గతాన్ని తవ్వితీయవలసిన అవసరమున్నదా, అనుద్దేశంగానైనా వాటి ప్రాధాన్యాన్ని యివి హెచ్చించటం లేదా అన్న ప్రశ్నలు తలయెత్తవచ్చు. ఈ లఘు గ్రంథాలలోని పలు వ్యాసాలు తెలియ చెప్తున్నట్లుగా 'అన్యులకు' వ్యతిరేకంగా హింసను ప్రేరేపించేటందుకై ఆరెస్సెస్ అతి హేయమైన పద్ధతులను అనుసరిస్తున్నది. ఇందుకుగాను మత భావనలను వుపయోగించు కోవాలని, అదేవిధంగా యీనాటికీ మన ప్రజలలోని అట్టడుగు తరగతుల వారిని ప్రభావితం చేస్తున్న సామాజిక అసమానతల, లింగ తారతమ్యాల ప్రాతిపదికను కలిగివున్న సంప్రదాయాలను, విశ్వాసాలను వినియోగించు కోవాలని ప్రయత్నిస్తున్నది. ఆరెస్సెస్ బోధించే హిందూత్వ అనేది వి.డి. సావర్కార్ రూపుదిద్దిన రాజకీయ భావన మాత్రమే. సాధారణ హిందూ విశ్వాసులకిది చాలాదూరం. రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వినియోగించు కోవటాన్ని వ్యతిరేకించి పోరాడేవారు తమ పోరాటం యొక్క లోతుపాతులు తెలుసు కోవలసిన అవసరం ఎంతైనా వున్నది.

వేర్వేరు మత విశ్వాసాలకు చెందిన విభిన్న ఛాందసవాద శక్తులు మతాన్ని రాజకీయాల కోసం వుపయోగ పెట్టుకుంటున్నాయి. ముస్లిం మత ఛాందసవాదులు అంతకంతకూ ముస్లిం యువజనుల్లోకి చొచ్చుకు పోవటం తీవ్రమైన ఆందోళన కల్గిస్తున్నది. ఈ శక్తులను ఏకాకులను చేసి వెనక్కు కొట్టవలసి వుంది.

జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నామంటూ తప్పుడు రీతిలో చెప్పుకునే మెజారిటీ హిందూ ఛాందసవాదులు నుంచి ముస్లిం ఛాందసవాదులు ప్రోత్సాహాన్ని పొందుతున్నారు. పరస్పర విరుద్ధ శక్తులుగా కనిపించే వీరు ఒకర్నొకరు బలపరచుకుంటూ మౌలిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరలిస్తున్నారు.

నరేంద్రమోడీ నేతృత్వాన బిజెపీ ప్రభుత్వం కేంద్రంలో తిష్టవేయడంతో, గతంలో అటల్ బిహారీ వాజపేయి హయాంలోవలె అధికార యంత్రాంగానికి ఆరెస్సెస్ దగ్గర కావటమేకాక, వాస్తవంలో ప్రభుత్వాన్ని అదుపుచేసే స్థాయికి చేరింది. మంత్రుల పనితీరు గురించి ఆరెస్సెస్ నాయకులకు నివేదికలను సమర్పించినపుడే అసలైన నాయకులెవరో స్పష్టమైంది. కనుక ఆరెస్సెస్ నిజస్వరూపాన్నీ, ప్రభుత్వంతో దానికున్న సంబంధాలనూ, యీనాడు రాజ్యాంగేతర శక్తిగా అది అధికారాన్ని చెలాయించటం గురించి బహిర్గతం చేయవలసి వుంది.

అంతేకాక నిజానికి నరేంద్ర మోడీ ఒక ప్రచారక్, అంటే, ఆరెస్సెస్ భావజాలానికీ, దాని సిద్ధాంతాలకూ, కార్యచరణకూ కట్టుబడిన పూర్తికాలపు కార్యకర్త. ఒక ప్రచారక్, భారత ప్రధాన మంత్రిగా మారటం ఆరెస్సెస్ పథకంలో పెద్ద ముందడుగు. గుజరాత్–2002, ఆయన నేతృత్వంలో సాగిన హిందూరాష్ట్ర పథకం యొక్క ఫలితం, ఒక ప్రయోగం. దీనికి ఆరెస్సెస్ పూర్తి మద్దతు వున్నది. 2014 లోకసభ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించి పెట్టేదెవరన్న విషయమై 2013–2014లో బిజెపీలో విభేదాలు తలెత్తినపుడు మోడీ అభ్యర్థిత్వానికి ఆరెస్సెస్ వెన్నుదన్నుగా నిలవటమే కాక ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని ఎల్.కె. అద్వానీ తదితర సీనియర్ నాయకుల వ్యతిరేకతను రెచ్చకొట్టింది. ఒకప్పుడు ఆరెస్సెస్‌లో తనకు సహచరులూ, యీనాడు బిజెపీ ప్రభుత్వంలో వున్నవారు పదేపదే మతవుద్రికత్తలను రెచ్చగొట్టే చర్యలకూ, ప్రకటనలకూ పాల్పడుతున్నప్పటికీ వారిపై చర్య తీసుకోవటానికి ప్రధాన మంత్రి నిరాకరణ ఆరెస్సెస్‌పట్ల ఆయనకున్న విధేయతను తెలియచెప్తున్నది.

భారతదేశపు ప్రధానమంత్రి ముందుగా ఆరెస్సెస్ కార్యకర్త.

కనుక ఆరెస్సెస్ దేనికి ప్రాతినిధ్యం వహిస్తున్నదో దానికి సంబంధించిన వాస్తవాలు, కార్యకలాపాలు, విశ్లేషణా అందచేయ వలసిన అవసరం వున్నది. లౌకికవాద, ప్రజాస్వామ్య, సమానత్వ సూత్రాలను పరిరక్షించి పటిష్ఠం చేసేందుకై జరిగే పోరాటంలో యీ లఘు పుస్తకాలు వుపయోగ పడగలవనే మేము ఆశిస్తున్నాము.

ఈ వ్యాసాలను రచించి యిచ్చిన వారికీ, వీటిని వెలికి తీసుకువచ్చేందుకు తోడ్పడిన కామ్రేడ్స్‌కు, పార్టీ మిత్రులకు కేంద్ర ప్రచురణల తరపున మేము కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. వీటి నిమిత్తం వుపయోగించు కోవడానికి అనుమతి యిచ్చిన కార్టూనిస్టులకు కూడా మేము ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

**బృందాకరత్**

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు

# ఆర్ ఎస్ ఎస్ - గొడ్డుమాంసం రాజకీయాలు

**బృందాకరత్**

## 1
## మహమ్మద్ అక్లక్ హత్య

మహమ్మద్ అఖ్లక్ దాద్రీలోని బిసారం గ్రామానికి చెందిన సాదాసీదా మనిషి శాంతియుత జీవితాన్ని గడిపే సగటు భారతీయ పౌరుడు. 2015 సెప్టెంబరు 29న ఈద్ ఉత్సవాలు జరుపుకున్న తర్వాత, అదే గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఓ ముఠా అఖలక్‌ని చనిపోయేవరకు బాదారు. ఈ ఘటన జరుగుతున్నపుడు తండ్రిని కాపాడడానికి అడ్డుపడిన అతని కుమారుడు డానిష్ సైతం తీవ్రంగా గాయపడి, రెండు ఆపరేషన్ల తర్వాత మతిస్థిమితాన్ని కోల్పోయాడు. అఖలక్ కుటుంబంలోని స్త్రీలపై లైంగికహింస జరిగింది.

ఈ ఘోరాన్ని చేసిన హంతకులు, అంతటితో ఆగక అఖ్లక్ ని హత్యచేసి, రక్తంతో తడచిన తమ చేతులతో ఇల్లంతా వెతికి, ఫ్రిజ్‌లో ఉన్న ఓ మాంసం ముద్దను బయటకు తీసి సగర్వంగా చాటారు. ఏమని? అది "గొడ్డు మాంసమని/ గో మాంసమని. తమ చర్యలు సమంజసమని, సరైన న్యాయం చేశామని సమర్థించుకున్నారు.

హత్యానంతరం, అక్లక్ కుమార్తె సాజిదా "ఈ సమాజానికి ఓ ప్రశ్న వేసింది. " ఫ్రిజ్‌లో మాంసం, మేక మాంసమని తేలితే, మా తండ్రిని ఎవరు వెనక్కి తీసుకొస్తారు?" అని.

సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో పనిచేస్తున్న పోలీసు, గోవధ నిషేధాని కనుగుణంగా జరుగుతున్న విషప్రచారాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, హంతకులందరినీ అరెస్ట్ చేయకుండా, మాంసాన్ని మాత్రం పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. పరీక్షల్లో, దొరికింది గోమాంసం కాదని మేకమాంసమని' తేలిన ఫలితాన్ని ల్యాబ్ అధికారికంగా ప్రకటించింది.

కానీ ఆర్.ఎస్.ఎస్, బిజెపి నాయకులు ఇచ్చిన ప్రకటనలు మాత్రం తమ చర్యను నిస్సిగ్గుగా సమర్థించుకుంటున్నాయి. ఆర్సెస్ అధికార పత్రిక ఆర్గనైజర్ తన సంచిక నొకదానిపై 'ముఖచిత్రాన్ని' ప్రచురించిన ఓ వ్యాసం రాసింది. దాని సారాంశం "గోవధ చేసేవారిని, గొడ్డుమాంసం తినేవారిని చంపేందుకు వేదాలు అనుమతించాయని" అంతేకాదు. నిందితులందరూ పోలీసులచే అరెస్ట్ చేయబడలేదు.

ఈ సంఘటనానంతరం కొన్ని రోజుల తర్వాత మోడి ప్రభుత్వంలోని మంత్రి, దాద్రి ప్రాంత పార్లమెంట్ సభ్యుడు 'మహేశ్ శర్మ' బిశాదా గ్రామాన్ని సందర్శించి అరెస్టయిన వారికి న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చాడు. జరిగిన హత్యను "దైవికంగా జరిగిన ప్రమాదం" గా వర్ణించాడు. మహేశ్ శర్మ ప్రకటనతో నరేంద్ర మోడీ విభేదించలేదు. ప్రతి చిన్న విషయాన్ని ట్వీట్ చేసే 'నమో' దాద్రి గూర్చి పదిరోజుల వరకూ ఒక్కమాట కూడా మాట్లాడలేదు. "అత్యంత క్రూరమైన అకృత్యాన్ని" కనీసం ఖండించలేదు.

దాద్రి సంఘటనను ఓ అస్వాభావికతలో చంచల బుద్ధితో చేసిన పనిగా భావించడం చాలా పెద్ద పొరపాటు. గోమాంసం తింటున్న కారణంగా ఓ ముస్లింను చంపామన్న పుకారు సమాజానికి స్పష్టమైన సందేశాన్నిస్తుంది. అదే, చరిత్రగతిలో ఆరెస్సెస్ సృష్టించిన ముస్లిం వ్యతిరేక ధోరణి తన గురూజీగా మోడీ భావించే గోల్వాల్కర్ ఇచ్చిన సందేశమేమిటో ఓసారి పరిశీలిద్దాం.

"హిందూస్థాన్‌లో నివసించే పరాయి జాతులు, హిందూ సంస్కృతిని, భాషను అనుసరించాలి. హిందూ మతంపట్ల భయభక్తులతో కూడిన గౌరవాన్ని, హిందూ జాతియొక్క వైభవాన్ని గుర్తెరిగి జీవించాలి. హిందూ దేశంలో నివసిస్తున్న ఏ జాతి వారైనా సరే, తమ అస్తిత్వాన్ని మరచి, హిందూ జీవన స్రవంతిలో

కలసిపోవాలి. హిందూ జాతికి సంపూర్ణ విధేయులుగా బ్రతకాలి తప్ప, ప్రత్యేకమైన జీవన విధానాన్ని గుర్తింపును కోరకూడదు. ఆఖరుకు పౌరహక్కులతో సహా”
*మాధవ్ సదాశివ్ గోవాల్కర్ (We - or Our Nationhood defined)*

2015లో ఆరెసెస్స్ తన ప్రతి మాటలోనూ, చర్యలోనూ హిందూమతాన్ని, సంస్కృతిని మతీకరించి, కుటిలత్వంతో వ్యవహరించింది. ఈ ధోరణిని మనందరం, బయటపెట్టాలి. నిరోధించాలి. ఓడించాలి. తీవ్రంగా వ్యతిరేకించాలి.

## 2

## గోవధ నిషేధం ప్రచారంలోని వాస్తవాలు

బీహార్ ఎన్నికల అఖరిదశకు ముందు ముస్లింలు అధికంగా నివశించే ప్రాంతాల్లోని వార్తాపత్రికలలో “ఓ యువతి  గోవును అత్యంత ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటున్న” ప్రకటన వెలువడింది. తన మత పరమైన ధృవీకరణను ఈ ప్రకటన ద్వారా సంఘ్ పరివార్ స్పష్టపరిచింది. ముస్లింలను దృష్టిలో ఉంచుకుని హిందూ సైన్యం ఈ ప్రకటన గోవధకు వ్యతిరేకంగా చేసినప్పటికీ, పశు వధపై సంపూర్ణ నిషేధం విధించినట్లయితే ఎదురు దెబ్బ తినేది హిందువులే. అదెలాగో పరిశీలిద్దాం.

**రైతులు :**

రైతులు, ముఖ్యంగా హిందూ రైతులు తమకు ఉపయుక్తంగాని పశువులను కాంట్రాక్టర్లకు అమ్ముకుంటారు. గోవధ/ పశువధ సంపూర్ణ నిషేధం అమలులో కొస్తే నిరూపయోగంగా  ఉన్న పశువుల పోషణకు ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం రోజుకు కనీసం వంద రూపాయలు అంటే సంవత్సరానికి రూ॥ 36,500/– రైతులు భరించాల్సి ఉంటుంది. ప్రస్తుతమున్న వ్యవసాయ సంక్షోభంలో రైతులు దీన్ని తట్టుకోగలరా? పశువుల పెంపకంపై సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందా? పశు సంవర్థక శాఖ అధికారిక లెక్కల ప్రకారం ఏభైమూడు లక్షల పశువులు నిరుపయోగంగా వారి యజమానుల వద్దనున్నాయి.

హిందూసైన్యం కోరుతున్నట్లుగా ఈ పశువులన్నీ సంరక్షించబడటానికి, వేల ఎకరాల భూమి, కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఇరవై వేల కోట్ల రూపాయలు

ఖర్చుపెట్టాలి. ఈ మొత్తం గిరిజనుల సబ్‌ప్లాన్ నిధుల కన్నా, అంగన్‌వాడీలలోని బాలలపై పెట్టే ఖర్చుకున్నా, వృద్ధుల కిచ్చే వృద్ధాప్యపు పెన్షన్‌ల మొత్తాల కన్నా ఎక్కువ.

అంటే హిందూసైన్యం కోరేది పేద, బడుగు వర్గాల సంక్షేమం కన్నా, ఉపయోగంలేని పశువుల సంరక్షణకై ఖర్చు పెట్టమని.

ఈ వాస్తవానికి ఓ కపట కవచం కూడా తొడిగారు. అదే "బక్కచిక్కిన ఆవులు వ్యర్థ పదార్థాలను ఆహారంగా తీసుకుంటున్నట్లు" ప్రకటనల్లో బొమ్మలు వేసి" గోమాతను సంరక్షించు" అన్న నినాదాలు రాయడం. పశువులు పెరగడంతో పాటు వాటికి లభించే ఆహారం, వాస్తవ పరిస్థితులు దుర్భరంగా ఉంటాయి.

**తోలు పరిశ్రమ :**

రైతుల సమస్య ఈ విధంగా ఉండగా, ముడిసరుకు లభించక 'తోలు పరిశ్రమ' సైతం కుంటుపడుతుంది. "తోలు ఉత్పత్తుల ఎగుమతుల కౌన్సిల్" లెక్కల ప్రకారం 2006 - 2011 మధ్య సంవత్సరానికి 8.2 శాతం వృద్ధి ఎగుమతుల్లోనూ, 7.5 బిలియన్ డాలర్ల వాణిజ్య టర్నోవరు ప్రతి సంవత్సరం జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం నాణ్యమైన ముడిసరుకు గోవుల, ఎద్దుల చర్మాల నుండి లభించడం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పశుగణంలో 21% భారతదేశంలోనే ఉంది. సంఘ్‌పరివార్ యొక్క అర్థరహితమైన ప్రచారాల వలన తోలు పరిశ్రమ, ప్రస్తుతం ముడిసరుకుకై వెంపర్లాడే పరిస్థితి ఏర్పడింది. అంతర్జాతీయ వాణజ్యరంగంలో యూరప్ దేశాలకు తోలు వస్తువులను ఎగుమతి చేయడంలో చైనాకు పోటీగా మనదేశం ఉంది. మన దేశీయ ఉత్పత్తుల్లో చెప్పులు, బ్యాగులు, బెల్టులు, గుర్రపు జీనులు మరియు తోలుతో చేసే ఫర్నిచర్ ఉంటాయి. ఇప్పుడే ఎగుమతులన్నీ హఠాత్తుగా క్షీణించడానికి ప్రధాన కారణం ముడిసరుకు లభ్యం కాకపోవడం. కాగా మరోవైపు అంతర్జాతీయ మార్కెట్ సైతం కాస్త వెనుకంజ వేయడం.

2.5 మిలియన్ ప్రజలకు తోలు పరిశ్రమ ద్వారా ఉపాధి లభిస్తుంది. ఇందులో అధికశాతం షెడ్యూల్ కులాల వారు. చనిపోయిన జంతువుల చర్మం

ఒలిచే వృత్తిలో సుమారు ఎనిమిది లక్షల మంది దళితులున్నారు. ఇది చట్టబద్ధమైన ఉపాధే! కానీ హిందూ సైన్యం ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న పనులు దళితులను ఉద్దేశ్యించి చేస్తున్న పనులుగా, వారి ఉపాధికి గండి కొట్టే చర్యలుగా పరిగణించవచ్చు. అంతేకాదు, కాంట్రాక్టర్లు, ట్రక్ డ్రైవర్లు వ్యాపారస్తులు మొదలగు వారెందరో తోలు పరిశ్రమతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు కలిగి ఉన్నారు. వారు సైతం ఇదే గడ్డు పరిస్థితిని ఎదుర్కోవలసి ఉంటుంది.

కాన్పూర్‌కి చెందిన ఓ తోలు వ్యాపారి మాటల్లో చెప్పాలంటే "ప్రస్తుత పరిస్థితుల్లో చనిపోయిన ఓ ఆవుపై చర్మాన్ని వలచడం అంటే చట్టవ్యతిరేకంగా పులి చర్మం వలచినంత భయంకరంగా ప్రమాదకరంగా ఉంది. అందువలన గతంలో మాదిరి ఎవ్వరూ ఆపనికి ముందుకు రావడం లేదు. తమ అధికారంతో, రాజకీయ నేపథ్యంతో, నాయకుల అండదండలతో ప్రజల్లో ఏర్పరుస్తున్న భీతావహ పరిస్థితుల వలన లక్షల మంది ఉపాధిని, పరిశ్రమ ముడిసరుకుని నష్టపోతున్నాయి. కాన్పూర్‌లోని "పేష్ బాగ్ చర్మామండీ" ఆ చుట్టుప్రక్కల అతిపెద్ద మార్కెట్. గతంలో రోజుకి 150 ట్రక్కుల జంతు చర్మాలు వచ్చేవి. ఇప్పుడు రోజుకు 3 నుండీ 4 ట్రక్కులు రావడం గగనంగా ఉంది.

తోళ్ల పరిశ్రమల్లోనూ, వాటికి అనుబంధం ఉన్న ఉత్పత్తి కేంద్రాల్లోనూ, ప్రధానంగా పనిచేసేది దళితులు. ముడిసరుకు లభ్యంకాకపోవడం వలన వారిని పనుల్లో నుండీ తొలగించే పరిస్థితి ఏర్పడింది. దేశీయంగా లక్షలమంది తోళ్ల పరిశ్రమలో, ఉపాధి కోల్పోతుంటే ప్రస్తుత ప్రభుత్వం గోవుల, ఎద్దుల ముడి సరుకుని దిగుమతి చేసుకోవడానికి స్టాంప్ డ్యూటీ తొలగించింది. విదేశీ ఆహ్వానం స్వదేశీ తిరస్కారం ఇదే "మేక్ ఇన్ ఇండియా" పరమార్థం.

**గోమాంసం వాడకం**

మాంసం ఆధారిత పరిశ్రమలు సైతం దెబ్బతింటున్నాయి. మాంసం కొట్టే కటికవాళ్ల మాంసం ఎగుమతిదారులందరి జీవనోపాధి దెబ్బ తింటుంది. హిందువులు, ముస్లింలు రెండు మతాలవారూ ఇందులో ఉన్నారు.

ముస్లింలు ప్రధానంగా మాంసాన్నే ఆహారంగా స్వీకరిస్తారన్న వాదన పూర్తిగా అబద్ధం, సత్యదూరం. రాజకీయ వివేచనతో లాలూ ప్రసాద్ యాదవ్ "హిందువులు

కూడా గోమాంసం తింటారన్న" ప్రకటనను విరమించుకున్నప్పటికీ ఆయన మొదటి ప్రకటన సత్యం. చాలా రాష్ట్రాలలో ముస్లింల కన్నా, దళితులు, ఆదివాసీలు మిగిలిన వెనుకబడిన తరగతుల వారు ఎక్కువగా గోమాంసం ఆహారంగా తీసుకుంటారు.

"నేషనల్ కమిషన్ ఆన్ క్యాటిల్" అంటూ 2002లో వాజ్‌పేయి ప్రభుత్వం వేసిన కమీషన్ గోవధ నిషేధాన్ని సమర్థిస్తూనే, అయిష్టంగా, బలవంతంగా అంగీకరించినదేమిటంటే "దుర్భర దారిద్ర్యం, తరతరాలుగా, తీరప్రాంతాల్లో సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆహారపు అలవాట్లు, షెడ్యూల్ తెగల్లోనూ, షెడ్యూల్ కులాల్లోనూ, కొన్ని వెనకబడిన తరగతుల్లోనూ ప్రజలను పశుమాంస భక్షకులుగా మారుస్తున్నాయని" పేర్కొంది.

NSSO (National Sample Survey Organisation)....అంచనా ప్రకారం మనదేశంలో 5.2 కోట్లకు పైగా జనాభా, ముఖ్యంగా దళితులలో, షెడ్యూల్ తెగల్లో, పేదవారిలో విభిన్న వర్గాలవారు, మాంసాన్ని ఆహారంగా తీసుకుంటున్నారు.

ఆరెస్సెస్ ఉద్దేశ్యపూర్వ్వకంగా దాచినప్పటికీ గోమాంస భక్షణ అంశాన్ని రాద్ధాంతం చేయడానికి వెనకున్నది కుల, వర్గ దృక్పథమే! వారి ప్రచారోద్దేశ్యం, దేశవ్యాప్తంగా ప్రజల ఆహారపులవాట్లను నియంత్రించడమే! పేద ప్రజలకు చవకగా లభించే ప్రోటీన్ ఆహారాన్ని దూరం చేయడమే అవుతుంది. హిందూసేన ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న మరో తప్పుడు ప్రచారం చట్టబద్ధంగా ఎగుమతి చేయబడుతున్న దున్నపోతు మాంసాన్ని "చట్టవిరుద్ధంగా ఎగుమతి చేస్తున్న 'గో మాంసమని నరేంద్రమోడి వాదన ప్రకారం, 'గులాబి విప్లవం' (Pink Revolution) గా పిలవడుతున్న ఈ అంశంలో అతిశయోక్తులతో చెప్పిన మరో విషయం 'గోవులను విస్తృతంగా వధిస్తున్నది' పూర్తిగా అబద్ధం.

2012 పశుగణన లెఖ్ఖల ప్రకారం భారతదేశంలో ఆవుల శాతం, 2007లో లెఖ్ఖల కన్నా 6.2 అధికాశాతం వృద్ధిచెందాయి. మేకలు, గొర్రెలు, పందులు గణనీయంగా తగ్గిపోయాయి. గోమాంసం విస్తృతంగా వాడబడుతున్నదని చేస్తున్న ప్రచారం ఎంత సత్యదూరమో ఈ లెక్కలే నిరూపిస్తున్నాయి. చాలా రాష్ట్రాల్లో ప్రజలు తినేది దున్నపోతు మాంసం తప్ప గోమాంసం కాదు. ఎగుమతుల్లో సైతం ప్రధానంగా




విదేశాలకు వెళుతున్నది దున్నపోతు మాంసమే. వాస్తవాలతో ఆర్ఎస్ఎస్ తాననుకున్న రీతిలో ఉద్రేకాలను రెచ్చగొట్ట లేక పోతే అందుకు బలయ్యేది ముందుగా అవాస్తవాలే.

**చట్టబద్ధత:**

జరుగుతున్న విషప్రచారాన్ని సమర్థించుకుంటూనే, ఆరెస్సెస్ చేస్తున్న మరో వాదన, భారతదేశంలో సరైన చట్టబద్ధత లేదని. ఇది మరో అబద్ధం. పశుసంవర్థక శాఖ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ఈశాన్య రాష్ట్రాల్లో తప్ప, దాదాపు మిగిలిన అన్ని రాష్ట్రాల్లోనూ, గోవధ నిషేధానికి సంబంధించి ఏదో ఒక రూపంలో చట్టాలున్నాయి. ప్రస్తుతమున్న వాటితో సంఘ్‌పరివార్ సంతృప్తి చెందడం లేదు. ఎందుకని?

పనికొచ్చే పశువులు, నిరూపయోగమైన పశువుల గురించి చాలా స్పష్టమైన చట్టాలున్నాయి. చాలా రాష్ట్రాల్లో వ్యవసాయానికుపయోగించే పశువులు, ఎద్దులు గానీ, గోవులు గానీ, దున్నపోతులు గానీ నియమిత వయస్సు దాటి, పాలనివ్వలేక, వ్యవసాయ పనులకు పనికిరాక నిరూపయోగంగా ఉన్నట్లయితే సంబంధిత శాఖాధికారుల నుండీ "వధించడానికి అనుమతి పత్రం" పొందవచ్చని అధికారిక వెబ్‌సైట్ స్పష్టపరుస్తుంది. వీటిల్లో ఆంధ్రప్రదేశ్, అస్సామ్, బీహార్, గోవా, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. అయితే, అనుమతికి అనుసరించే విధానాలు వధించడానికి కావల్సిన వయస్సులలో తేడాలున్నాయి. ఉదాహరణకు కేరళలో 10 సంవత్సరాలు, మధ్యప్రదేశ్‌లో 15 సంవత్సరాలు, బెంగాల్, తమిళనాడు, కేరళలలో వట్టిపోయిన పశువులు వధించడానికి అనుమతించబడతాయి.

ఈ చట్టాలు కేవలం భారతదేశంలోనే ప్రత్యేకమైనవీ కావు. పాఠకులను ఆశ్చర్యం కల్గించే మరిన్ని విశేషాలు పరిశీలిద్దాం. పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలలో, పంజాబ్‌లో పాలిచ్చే పశువుల పట్ల, పనికిరాని పశువుల పట్ల కొన్ని కఠినమైన నిబంధనలున్నాయి. వీటిల్లో గోవులు, ఎద్దులు, ఒంటెలు సైతం ఉన్నాయి. ఇరాన్‌లో కూడా, కొన్ని నిబంధనలున్నాయి. సోషలిస్ట్ క్యూబాలో సైతం పాలిచ్చే పశువుల వధ, వట్టిపోయిన పశువుల వధ విషయంలో స్పష్టమైన చట్టాలున్నాయి. ఈ విషయంలో క్యూబాకు, అమెరికా కల్గించే ఆర్థిక అడ్డంకులున్నాయి. ఎన్నున్నా, క్యూబా ప్రభుత్వం తమ దేశంలో 7 సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు పాలను, 7 నుండి స్కూల్ ఫైనల్ వరకూ "పెరుగు" ని ఉచితంగా తమ దేశ భావిపౌరులకు అందిస్తుంది. మాంసం కోసం పశువులను వధించడం ఈ విధానానికి ఆటంకంగానే ఉన్నప్పటికీ, క్యూబాలో ఆర్థిక పరమైన అవసరాలకు గోవధ, పశువధ అడ్డంకి కాదు.

## 3

## అంబేద్కర్ రాజీ సూత్రం /మధ్యేమార్గం

భారతదేశంలోని హిందూత్వ శక్తులకు మరో చర్చనీయాంశం సైతం ఉంది. అదేమిటంటే, ఖురాన్ అనుమతించడం లేదని, మత సంబంధ విషయంగా పాకిస్థాన్ పందిమాంసం వినియోగాన్ని నిషేధించింది. అదే విధంగా, భారతదేశంలో గోమాంస నిషేధం విధిస్తే తప్పేమిటి? అని! మరో విధంగా చెప్పాలంటే భారతదేశాన్ని "హిందూ పాకిస్థాన్" గా మార్చడమన్నమాట. ప్రస్తుతం వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్న వేర్వేరు చట్టాలన్నింటినీ ఉమ్మడిగా ఓ జాతీయచట్టంగా చేసి "గోమాంసాన్ని" నిషేధించే దిశగా ఏర్పాటు చేయడం, ఆర్ఎస్ఎస్ చేస్తున్న డిమాండ్‌ను ఈ వాదన ప్రతిఫలిస్తుంది.

కులవ్యవస్థ స్వరూపాన్ని దళితుల పట్ల బ్రాహ్మణుల, అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, ఆచరించే అంటరానితనాన్ని ధ్వంసం చేయాలని కోరుకున్న అంబేద్కర్ ఈ విషయాన్ని విశ్లేషించిన తీరును చూద్దాం. పశుమాంసాన్ని, గోమాంసాన్ని దళితులు ఆహారంగా తీసుకుంటారు గాబట్టి వాళ్లు "అపరిశుద్ధులుగా/అంటరానివారుగా భావించడం

జరుగుతుంది. గోవధ నిషేధాన్ని డిమాండ్ చేయడమంటే లౌకిక రాజ్యాంగంలో హిందూత్వాన్ని ప్రవేశపెట్టడమే!

గోవధ నిషేధం రాజ్యాంగ బద్ధం చేయాలని చాలామంది సభ్యులు పట్టుబట్టారు. చేయకూడదన్న అభిప్రాయాన్ని సైతం సమాన సంఖ్యలో వ్యక్తపరచి, అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మధ్యేమార్గంగా అంబేద్కర్ ఆదేశిక సూత్రాలలోని ఆర్టికల్ నెం. 48లో ఈ విషయాన్ని పొందుపరిచారు.

ఈ సందర్భంగా ఆనాటి రాజ్యాంగ అసెంబ్లీలోని సభ్యుడు గోవధ నిషేధాన్ని బలంగా వ్యతిరేకించిన "పండిట్ టాకూర్ దాస్ భార్గవ" ఏమన్నారంటే "అంబేద్కర్ మిగిలిన సభ్యుల ఆలోచనలను, ఉద్దేశ్యాలను నేను ఖచ్చితంగా వ్యతిరేకిస్తున్నాను. ఇది ఒక రకంగా నేనూ, నాలాంటి మరికొందరి త్యాగంగా భావిస్తున్నాము. మరో సభ్యుడు గోవింద్ దాస్‌తో పాటుగా మరికొందరు సభ్యులు ప్రాథమిక హక్కుల్లో సవరణలు కోరారు. గోవధ నిషేధాన్ని ఆదేశిక సూత్రాలలో గాక, ప్రాథమిక హక్కుల్లో చేర్చాలని తమ అభ్యంతరాలను వ్యక్తపరిచారు. అయితే అంబేద్కర్ సారథ్యంలోని సభ్యుల బృందం మాత్రం ప్రాథమిక హక్కుల్లో గాక, ఆదేశిక సూత్రాల్లోనే చేర్చాలని నిర్ణయించారు. కారణం ఈ నిబంధన, బలవంతంగా తమపై రుద్దబడిందని ప్రజానీకం భావించరాదని– అభిప్రాయపడి, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కుల ఉద్దేశ్యాలు సైతం దెబ్బతినకూడదని నిర్ణయం జరిగింది.

నిజానికి ప్రాథమిక హక్కుల్లో ఈ విషయం చేర్చినట్లయితే దేశంలోని హిందూయేతరుల మనోభావాలు దెబ్బతింటాయి.

నిజానికి జాతీయస్థాయిలో గోవధపై ఒకే రకమైన చట్టముండాలన్న ఆలోచనను వ్యతిరేకించింది హిందూయేతరులు కాదు, లౌకిక భావనలున్న హిందువులే అధికంగా దీనిని వ్యతిరేకించారు.


ఆర్టికల్ 48 ప్రకారం "రాష్ట్రం వ్యవసాయాన్ని పశుపోషణను ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ పెంపొందించాలి అరుదైన జాతులను కాపాడటం, వాటి జాతి వృద్ధికొరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పాలిచ్చే ఆవులు, దూడలు మొదలగు జంతుజాలాన్ని వధించరాదు."

అంబేద్కర్ పైవిధంగా మతపరమైన అభ్యంతరాలను అధిగమించారు. ఆదేశిక సూత్రాలలో ఎక్కడా "గొడ్డుమాంసం" తినరాదని నిర్వచించలేదు. దీనికి వ్యతిరేకంగానే ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ జగడమాడుతూ, కయ్యానికి కాలుదువ్వుతుంది.

## ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రయత్నాలు

1994లో మదన్‌లాల్ ఖురానా నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఢిల్లీలో మొట్టమొదటగా "గొడ్డు మాంసం కలిగి ఉండటం నేరం" గా ప్రకటించింది. చట్టబద్ధంగా నిరూపించుకోవలసిన బాధ్యత "ఆనస్ ఆఫ్ ప్రూఫ్" ని సైతం మొట్టమొదటగా ప్రవేశపెట్టింది వీరే! ఈ కఠినమైన చట్టమే దేశ రాజధానిలోని కేరళ భవన్‌పై వంటయింటిలో గోమాంసం వండుతున్నారని దాడులు చేయించింది. దాడుల్లో తేలిందేమిటంటే వండుతున్నది "గొడ్డు మాంసమని, గోమాంసం కాదని.." మోడి హయాంలో, గుజరాత్‌లో గోవధ, గొడ్డుమాంసం కలిగి ఉండటం పై సంపూర్ణ నిషేధం విధించారు.

**దాద్రి : మత కలహాలు లేని ప్రాంతం**



**ఆర్ ఎస్ ఎస్ మాత్రమే దీన్ని కనిపెట్టింది.**

మోడీ ప్రభుత్వం అధికారంలోనికి రావడం, హిందూత్వ శక్తుల పెత్తనం పెరగడం వలన బిజెపి పరిపాలిస్తున్న రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలలో కొత్త చట్టాలను చేయడం, పాత చట్టాలలో మార్పులు తేవడం చేసి, గోవధ, గోమాంస భక్షణను నిషేధించాయి.

అంబేద్కర్ చేసిన ఫార్ములాను మార్చి తిరగేసి చట్టపరంగా మార్పులు తెచ్చి వధించడానికి అనుమతి పత్రాలను పొందకుండా, తొలగించేసి, సంపూర్ణంగా దేశవ్యాప్తంగా గొడ్డు మాంసాహారాన్ని నిషేధించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం "జాతీయ చట్టం" ఏమాత్రం అవసరం లేదు. మోడీ ప్రభుత్వం ఈ దిశగా వేసే ప్రతి అడుగునూ, చర్యను, ఖచ్చితంగా వ్యతిరేకించి, మైనారిటీలను సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది కేవలం మైనారిటీలను సంరక్షించాల్సిన పోరాటమే కాదు; రైతుల, దళితుల, పేద వర్గాలందరినీ సంరక్షించాల్సిన పోరాటం. మరీ ముఖ్యంగా భారతదేశం "హిందూరాష్ట్రం" గా మారకుండా నిరోధించాల్సిన పోరాటం.

# ఆర్ ఎస్ ఎస్ - "దేశీయ" ఆవు

*ఇంద్రజిత్ సింగ్*

భారతదేశానికి సాంస్కృతిక సాంఘిక పరిరక్షకులుగా తమకు తామే భావించుకునే సంస్థలు, మరియు ఆర్ఎస్ఎస్ భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోడి నాయకత్వం అండ చూసుకుని, ఈ మధ్యకాలంలో హింసాప్రవృత్తిని విపరీతంగా పెంచాయి. ఎన్నెన్నో అబద్ధపు వాగ్దానాలు చేసి, ఆనాటి అధికార వర్గానికి వ్యతిరేకంగా విస్తృతమైన ప్రచారం చేసి యుపిఏ 2 ప్రభుత్వాన్ని కూలదోసినప్పటికీ బిజెపి దేశవ్యాప్తంగా సాధించింది కేవలం 31 శాతం ఓట్లు మాత్రమే. చాలా స్వల్పమైన ఆధిక్యతతో అధికారం చేపట్టిన బిజెపి, క్షేత్రస్థాయిలో, భిన్నవర్గాలలో చెలరేగుతున్న అసంతృప్తిని గమనించీ గమనించనట్లుగా వ్యవహరిస్తూ తన ధోరణిలో పోతుంది. ఈ స్వల్ప పలుచని రాజకీయ పునాదికుండా రోజు రోజుకీ వివిధ తరగతులు ప్రజలలో పెరుగుతున్న అంసతృప్తి, ముఖ్యంగా వ్యవసాయ సంక్షోభం ఎదుర్కొంటున్న రైతులలో పెరుగుతున్న అసంతృప్తి వలన, దూకుడుగా అమలు పరుస్తున్న ఆర్థిక విధానాల వలన మరింత పలుచనవుతున్నది. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు బిజెపి హిందూత్వ శక్తులు మతం ప్రాతి పదికన, కులం ప్రాతిపదికన ప్రజలను చీల్చేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాయి 'ఆవు' అందులో ఒకటి. ఎందుకంటే ఆనాడే కాదు, నేటికి ఉత్తర భారతీయులకు కులాల కతీతంగా అందరూ పూజించే "పవిత్రమైన పశువు" నిజానికి జనరల్ ఎలక్షన్స్‌కి ముందే, గోవుని కేంద్రబిందువుగా చేసుకుని మతపరమైన అంశంగా ప్రజలను రెచ్చగొడుతూ, ముస్లిం మైనారిటీపై, దళితులపై దాడులను ముఖ్యంగా ఎన్నికల ముందు, ప్రారంభించింది.

ఉత్తరప్రదేశ్ లో దాద్రి ప్రాంత "బిషాదా" గ్రామంలో అత్యంత పాశవికంగా చంపబడిన "మహ్మద్ అలక్" ఉదంతమే దీనికిబలమైన ఉదాహరణ. అత్యంత గోప్యంగా, కుట్రపన్ని ఓ పద్ధతి ప్రకారం చేసిన హత్య.

ముందుగా అలక్ కుటుంబం "బీఫ్"ని దాచారన్న పుకార్లు వ్యాపింపచేశారు. ఇదే విధంగా హిమాచల్ ప్రదేశ్‌లోనూ, జమ్ము కాశ్మీర్‌లో సైతం మరో రెండు హత్యలు అత్యంత పాశవికంగా గోవులను చంపుతున్నారంటూ, నెపం వేసి చంపేయడం జరిగాయి. హర్యానా ముఖ్యమంత్రి, ప్రజలను రెచ్చగొడుతూ ఓ హీనమైన, దౌర్జన్యకరమైన ప్రకటన చేశాడు. అదేమిటంటే 'బీఫ్ తినడం మానేస్తేనే ముస్లింలు ఈ దేశంలో ఉండాలని. "ఓ సంవత్సర క్రితం ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం సమయంలో అతను రాజ్యాంగపరంగా చేసిన ప్రమాణాలకు ఇది పూర్తిగా వ్యతిరేకమే కాక, ఉల్లంఘించడమే! ఈ సంఘటనలన్నీ గమనిస్తే ఒక పద్ధతి ప్రకారం, క్రమానుగతంగా గోవులను చంపుతున్నారనడం, మాంసం తినకూడదని నిషేధాజ్ఞలు విధించడం చుట్టూ ఉన్నది "గోవు" అహంకారపూరిత ధోరణితో, అసహనాన్ని ద్వేషభావనలను ప్రజల మధ్య రేపడమే లక్ష్యంగా, చాపక్రింద నీరులా సాగుతుందీ వ్యవహారం ఈ పరిస్థితిని, ఆవు చుట్టూ తిరుగుతున్న అంశాలను సంపూర్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

హిందీ ప్రాంతమైన బీహార్, ఉత్తరప్రదేశ్‌ల మధ్య ప్రాంతం వారి కల్పవృక్షంగా ("Cow belt"). కారణం ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయ క్షేత్రాలను దున్నడం కోసం రవాణా సౌకర్యాల కోసం ఎద్దులతోనూ, పాల ఉత్పత్తుల కోసం, ప్రత్యుత్పత్తి కోసం గోవులతోనూ ,నిండి ఉంటాయి. అందువలన వ్యవసాయదారులకే కాక, పాలెకాపుగాళ్ల కుటుంబాలకు సైతం ఆవు అత్యంత ప్రధానం. పశువులను సంరక్షించడం, పునరుత్పత్తి కోసం పెంచడం అన్నది కేవలం గ్రామీణ ప్రాంతాలలోనేగాక పట్టణాలలోని ప్రజలకు సైతం అత్యంత ముఖ్యమైన వృత్తి. అందువలన, పాలిచ్చే పశువుగానే గాక, ఎద్దులకు జన్మనిచ్చే తల్లిగా సైతం గుర్తించి "గోమాత" అని పూజించడం ప్రజలకు అలవాటు. అందుకే "గోమాతకు జై" అనేది అత్యంత పవిత్రమైన ఉచ్ఛారణగా ప్రజలలో నాటుకుంది, ప్రఖ్యాతి చెందింది. అంతేగాక "ఆర్యసమాజం" ప్రభావం సైతం ఈ ప్రాంత ప్రజలపై ఉంది. ఎవరైనా వ్యక్తి, తనకు జన్మనిచ్చిన తల్లిపైగానీ, గోవుపై

గానీ ప్రమాణం చేస్తే అది ఖచ్చితమని ఎలాంటి అపనమ్మకానికీ తావులేని అంశమని భావించడం ఇక్కడ సహజం. అయితే, 'మగపశువు' జనిస్తే శుభసూచకంగా, 'ఆడపశువు' పుడితే అశుభ సూచకంగా నమ్ముతారు. అదే దున్నపోతు పుడితే దీనికి వ్యతిరేకంగా భావిస్తారు. కాలానుగతంగా ఎన్నెన్నో పరిణామాలు చోటు చేసుకుని సమాజ చిత్రం మారింది.

గ్రీన్ రివల్యూషన్ దేశంలో రావడం, మానవుల స్థానంలో యంత్రాలు తయారయ్యి, ఎక్కువ ఫలితాన్ని ఇవ్వడం జరిగిన తరుణంలో మనదేశంలో 'ట్రాక్టర్లు వచ్చి ఎద్దుల స్థానాన్ని ఆక్రమించాయి. ఎద్దులతో, నాగలితో పొలాన్ని దున్నే రైతులు పల్లెల్లోసైతం కనుమరుగవుతున్నారు. గోవుస్థానాన్ని  గేదె, ఎద్దులస్థానాన్ని ట్రాక్టర్లు ఆక్రమించడం జరిగింది. దున్నపోతు స్థానాన్ని గిత్తలు ఆక్రమించి రవాణా సౌకర్యాలకు,  పొలం దున్నడానికి ఉపయోగించబడ్డాయి.

హర్యానా రాష్ట్రంలో "ముర్రా" జాతి గేదెలు అధిక స్థాయిలో పాలు ఇవ్వడానికి పేరుగాంచాయి. క్రమేపీ ఈ జాతి పశువులు దక్షిణ భారతదేశానికి సైతం విస్తరించి వ్యవసాయదారులకు దుర్భిక్ష సమయంలోనూ, నిత్య జీవితంలోనూ మంచి ఆదాయాన్నిచ్చే మార్గాలయ్యాయి. ముర్రా జాతికి చెందిన ఓ గిత్త, ఈ మధ్య కాలంలో 6 కోట్ల రూపాయలకు ధర పలికినా, కర్నాల్  జిల్లాకు చెందిన రైతు దాన్ని అమ్మలేదు. ఈ ప్రాంతంలో గోవుకన్నా గేదె  ప్రాధాన్యతకు పైన చెప్పినది కేవలం ఓ ఉదాహరణ మాత్రమే.

గత నాలుగు దశాబ్దాల కాలంలో హర్యానా రాష్ట్రంలోనే 1966లో 40.9 శాతమున్న గో సంపద 2007 నాటికి 14 శాతానికి పడిపోయింది. అదే సమయంలో 50.7 శాతమున్న గేదెలు 79 శాతానికి పెరిగాయి. దీనికి ప్రధాన కారణం ఆవుల కన్నా గేదెల కయ్యే ఖర్చు చాలా తక్కువ. ఫలసాయం మాత్రం ఎక్కువ. ఒక ఆవు 2.9 లీటర్ల పాలిస్తే గేదె 4.6 లీటర్లు ఇస్తుంది. వెన్నశాతం కూడా అధికంగా ఉంటుంది.

మరో కోణంలో పరిశీలిస్తే, దేశీయంగా పెరిగిన ఆవులలో సంప్రదాయబద్ధంగానే ఉంటుండగా, వాటి స్థానాన్ని సంకరజాతి పశువులు ముఖ్యంగా 'సాహివాత' లేదా 'జెర్సీ' లేదా "హోలిస్టియన్ ఫ్రీషయన్" ఆక్రమిస్తున్నాయి.

అందుచేతనే దేశీయ ఆవు, ఇళ్లల్లో ఉంటూనే ప్రధానంగా పునరుత్పత్తికి పనికొస్తున్నాయి. అంతేగాక గ్రామాల్లో వదిలివేయబడి రోడ్డున తిరిగే ఈ పశువులు జనజీవనానికి ఇబ్బంది కలిగించడమే గాక, పట్టణాలలో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. విశేషమేమిటంటే ఈ విధంగా నిర్లక్ష్యానికి గురవుతున్న ఈ ఆవులే, పవిత్రమైనవిగా పూజింపబడుతున్నాయి. ఈ గోవులన్నింటినీ గోశాలలకు తరలిస్తున్నారు. ఈ తరలింపు వెనుక వారి వారి ప్రయోజనాలు సైతం దాగి ఉన్నాయి. ప్రజలు తాము పుణ్యం కోసం చేసే దానాల్లో గోశాలలుంటాయి. ప్రభుత్వపరంగా, అధికారికంగా రిజిష్టర్డ్ చేయబడిన ఈ గోశాల కమిటీలు, సైతం ఈ మధ్యకాలంలో ప్రభుత్వ నిధులను పుష్కలంగా పొందుతున్నాయి.

అందుకే గోశాలల మేనేజర్లు, ఎలాంటి ప్రయోజనం లేని నిరుపయోగ గోవులనుసైతం తక్షణమే తమ గోశాలల్లో చేర్చుకుంటారు. ఇక్కడ గమనించాల్సిన అంశమేమిటంటే పాలిచ్చే పశుసంపద ఇళ్లల్లోనే ఉంటుంది. అస్సలేమీ పనికిరాదనుకున్నా గోవు అర్ధరాత్రుల్లో వదిలివేయబడుతుంది.

పనికిరాని ఈ పశువులను, ఆవులను కొనసాగనివ్వడం సామాన్య ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పశువులను అమ్ముకునే మధ్యవర్తుల జీవనోపాధి దెబ్బతినగా, అస్తవ్యస్తంగా రహదారులపై తిరిగే వాటి వలన ప్రజలెందరో ప్రమాదాలకు లోనవుతున్నారు. గ్రామాల్లో పనీపాట లేని దున్నపోతులు, వ్యవసాయ క్షేత్రాలను వినాశనం చేయడమే గాక, గర్భంతో ఉన్న గేదెలపై ఎగబడటం వలన, చాలా గేదెలు గర్భస్రావానికి లోనవుతున్నాయి.

యజమాని ఆధ్వర్యంలో లేని ఈ పశువులు ఒక గ్రామం నుండీ మరో గ్రామానికి వెళ్లడం, అక్కడ వినాశనం చేయడం వలన ఇరుగు పొరుగు గ్రామాలలో గొడవలు సైతం తలెత్తుతున్నాయి. చిత్రమేమిటంటే పంటనాశనమయిన రైతుల మధ్య గొడవలు ఓ దిశగా తలెత్తుతుంటే "గో భక్తులు" మరిన్ని గొడవలకు కారణమవుతున్నారు. మతపరమైన దుష్టరాజకీయాలకు పునాదులు వేస్తున్నారు.

లక్షలకొలది పశువులు ఒక రకంగా నిర్లక్ష్యానికి లోనవుతుండగా, వట్టిపోయిన పశువులలో రోగాలు, ఆకలి, ప్రమాదాల పాలయ్యి వివిధ ఆరోగ్య సమస్యలకు


లోనవుతున్నాయి. విభిన్న కారణాలతో చనిపోతున్న పశువులు సైతం చంపబడ్డాయని ''గోభక్తులచే'' ముద్ర వేయబడి ముస్లిములపై, దళితులపై దాడులకు కారణమవుతున్నాయి.

ఎలాంటి కారణాలు చూపకుండానే గతంలో జరిగే "పశువుల సంత"లు ఆపివేయబడ్డాయి. అందువలన, ఏ కారణం చేతనయినా ఒకచోట నుండీ, మరొకచోటుకు తరలింపబడుతున్న పశువులను, కేంద్రంగా చేసుకుని వాటిని వధించడానికి తీసుకెళుతున్నారని "గోభక్తులు" గొడవలు సృష్టించి ఉద్రిక్త పరిస్థితులకు కారణమవుతున్నారు. పోలీసులు సైతం వారితో కుమ్మక్కయ్యి గూండాల సహాయంతో సమస్యలకు కారణమవుతున్నారు. హర్యానా రాష్ట్రంలోని జజ్జార్ పట్టణంలో, 2002లో పోలీసు కస్టడీలోనున్న ఐదుగురు అమాయక దళిత యువకులను చంపేయడం, నేటికీ ప్రజలెవ్వరూ మరవని విషాద సంఘటన.

ఆల్ ఇండియా కిసాన్ సభ, నిరుపయోగ పశువులను తొలగించే అంశంపై ఎన్నో రాష్ట్రాలలో పోరాటం చేస్తుంది. రైతులు సైతం పశువుల సంతలను పునరుద్ధరించాలని, నిరుపయోగంగా ఉన్న వాటిని తొలగించుకునే విధంగా అనుమతి నివ్వాలని, గోశాలలోని పశువుల వలన తలెత్తుతున్న మతపరమైన వివాదాలను, నిరోధించాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కానీ, బిజెపి కేంద్రలో అధికారంలోకి వచ్చిన అనంతరం, హర్యానా రాష్ట్రం "గోవు" ఆధారంగా రాజకీయ సమస్యలను ఉధృతం చేస్తుంది.

2015 మార్చి 16న హర్యానా రాష్ట్ర అసెంబ్లీ "హర్యానా గోవంశ సంరక్షణ మరియు సంవర్ధన చట్టాన్ని" తెచ్చింది. దీని ప్రకారం, ఎవరి ఆధ్వర్యంలో గోవులున్నాయో, వారుసైతం పశువులకు ఎలాంటి హాని కలిగించినా శిక్షార్హులవుతారు. గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను గోరక్షణ కోసం స్వచ్ఛంద సంస్థలకు కేటాయించడమేగాక, నిధులనుసైతం చాలా ఉదారంగా ఇస్తుంది. దీనిని ఆధారం చేసుకుని "గో సంరక్షణ" పేరుతో ఆర్ఎస్ఎస్ సంబంధాలు, రాజకీయ సంబంధాలు పలుకుబడి కలిగిన అనేకానేక మంది ప్రభుత్వ భూములను ఆయాచితంగా కొట్టేస్తున్నారు. నిజానికి గ్రామాల్లోని ఖాళీ భూములలో మూడవ వంతు షెడ్యూల్ కులాల వారి ఇళ్లకోసం, ఇళ్లులేని నిరుపేదల కోసం కేటాయించాలి.

"గోవంశ" పేరుతో దోహతక మహర్షి దయానంద్ యూనివర్శిటీలో కొన్ని నెలల క్రితం అధికారిక సదస్సు ఒకటి నిర్వహించబడింది. వ్యవసాయ శాఖ మంత్రి దిన్‌కర్‌తో పాటుగా ఆధ్యాత్మిక స్వాములు, బాబాలు వేదికను అలంకరించారు. వేదిక సాక్షిగా మంత్రిగారు చేసిన అనేకానేక ప్రకటనలలో ముఖ్యమైనది "దేశీయ గోవులను రక్షిస్తూ పాలకోసం డైరీలను నడిపే వారికి 50% సబ్సిడీ ప్రభుత్వమే ఇస్తుందని. ఈ ప్రకటన ఎంత అర్థరహితం అపహాస్యం? ప్రజల యొక్క నమ్మకాలను పోషించడం తప్ప ఏ మాత్రం ప్రయోజనం లేని ప్రకటన ఇది. ఎందుకంటే సంకరజాతి పశువు ఇచ్చే ఫలాన్ని దేశీయగోవు పాలరూపంలో ఇవ్వదు. ఇవ్వలేదు. అంతేగాక వీటికి దేశీయ గోవులకిచ్చినంత ప్రాధాన్యత గుర్తింపు రెండూ ఇవ్వకపోవడం శోచనీయం.



# ప్రాచీన భారతదేశంలో గోవు

డాక్టర్ షియోదత్

దాద్రిలోని బిషాలా గ్రామంలో, హిందుత్వ మూకలతో అత్యంత పాశవికంగా చంపబడిన అమాయక ముస్లిమ్ "అఖ్లక్" ఉదంతం, బహుళ సంస్కృతులు, భిన్న మతాలున్న ఈ దేశాన్ని, ప్రజాస్వామ్య వాదులను, లౌకిక వాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనకు కొనసాగింపుగా, మత అసహనానికి గురిచేస్తూ ముస్లిములపై గోమాంసం కలిగి ఉన్నారంటూ గోవధ జరుగుతుందంటూ దాడులు జరుగుతున్నాయి.

జరుగుతున్న సంఘటనలను RSS - BJP అధికార ప్రతినిధులు, జాతీయ స్థాయిలో కేంద్రమంత్రులు, నిస్సిగ్గుగా, ఎలాంటి భేషజం లేకుండా సమర్థిస్తున్నారు. తమ సమర్ధనకు వారు ఆపాదించుకుంటున్న వాదన ఏమిటంటే "వేదాలు గోమాంస భక్షణను నిషేధించాయని, భుజించిన వారికి క్రూరమైన శిక్షలు విధించమని ఘోషించాయని," అంతేగాక "ముస్లిములు ఈ దేశంలో ప్రవేశించకముందు గోమాంస భక్షణ మన దేశంలో లేదని" కానీ ఇది పూర్తిగా అబద్ధం వాస్తవ విరుద్ధం.

ప్రసిద్ధ చరిత్రకారులు ప్రొఫెసర్ ఆర్.ఎస్. శర్మ, ప్రొఫెసర్ రొమిల్లా థాపర్, భారతీయ చరిత్రలో దిట్ట బెంగాల్ పునరుద్ధరణ ఉద్యమంలో ప్రముఖ పాత్రపోషించిన "రాజేంద్రలాల్ మిత్ర"(భారతదేశపు ఆహార అలవాట్లు – పుస్తక రచయిత) "ధర్మశాస్త్రాల చరిత్ర Vol II " రచయిత PV ఖానే," "పవిత్రమైన

గోవు యొక్క పురాణం" రచయిత DN ఝా తదితరులు ప్రాచీన భారతదేశంలో గోవధను, గోమాంస భక్షణ గురించి ఎన్నెన్నో ఉదాహరణలు చెప్పారు. సోదాహరణంగా వివరించారు. అవేమిటో ఓసారి పరిశీలిద్దాం!

"కురు – పంచల" గా ఖ్యాతిగాంచిన పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానాలోని కొన్ని ప్రాంతాలలో వేదకాలం నుండీ గోవులను, ఎద్దులను వధించే అలవాటున్నట్లు పురావస్తు పత్రాల ద్వారా నిరూపించారు. వివిధ దేవతలను, పశువులను బలియిచ్చే ఆచారాలు వేదకాలంలో ఏ విధంగా ఉన్నయో పుస్తకాల ద్వారానే నిరూపించారు.

ఉదాహరణకు, యుద్ధాలకు, వానకు, మెరుపులకు అధినాయకుడయిన "ఇంద్రుడి"ని సంతృప్తిపరచడానికి "వృషభాన్ని," మచ్చలున్న ఆవుని "మారుతి"కి, అందానికే, ఆరోగ్యానికీ, దిశలకు అధిపతులైన అశ్వనీ దేవతలకు "రాగి వర్ణమున్న ఆవు"ని, యుద్ధంలో ఇంద్రునికి సాయంగా ఉండే "మిత్ర"కోసం, వరుణ దేవుడి కోసం ఆవులను బలియిచ్చే సంస్కృతిని స్పష్టంగా ప్రకటించారు.

వేదకాలానంతరం ప్రవచింపబడిన ప్రఖ్యాత బ్రాహ్మణ గ్రంథం "శతపత/బ్రాహ్మణ" (S.Br.×7.1.3) గో మాంసం ఎంత గొప్ప, బలమైన ఆహారమో తెలుపుతుంది. "త్రైత్రేయ సంహిత" లో మరణానంతరం జరిపే "శ్రాద్ధ కర్మలలో" ఆవుని వధించి, దాని శరీర అంగాలను ముక్కలుగా చేసి, ఆ దారిలో వెళ్లేవారికి దానమివ్వమని చెబుతుంది. "సద్వంశ బ్రాహ్మణ" గ్రంథంలో, పాలిచ్చే గోవుని లేదా అనుస్థరణి గోవుని, చనిపోయిన వ్యక్తి శరీరం ప్రక్కన ఉంచి సాగనంపితే ఆ శవం "వైతరణి నది"ని దాటించడానికి సహకరిస్తుందని తెలుపుతుంది. (Sadv.B.1.7.1) మానవ శవానికి అంత్యక్రియలు చేసే సమయంలో, శరీర అంగాలను మంటలనుంచి రక్షించేందుకు గోవు అంగాలతో కప్పాలని ఉంది. "త్రైత్రియ సంహిత"లో సైతం ఇదే పునురుద్ఘటించబడింది.

తర్వాత కాలంలో సైతం, ప్రజల మధ్య బహిరంగంగా జరిగే వివిధ క్రతువులలో గోవధను మిగిలిన జంతు వధలలో కలిపే వారని వేదాలు తెలియజేస్తునే ఉన్నాయి. రాజ్యాన్ని అధికారాన్ని చేజిక్కించుకోవడానికి, తన

సామ్రాజ్య విస్తరణకు వంశవృద్ధికి, అశ్వమేధ యాగము లో సుమారు ఆరువందల రకాల పశువులను బలి ఇవ్వాలని అందులో గోవులు కూడా ఉంటాయని తెలియజేశారు.

"మైతరాయణి సంహిత" కూడా "అగ్రదేహ్య" (యజ్ఞాలలో) రాజులు చేసే కార్యక్రమంలో అన్ని బహిరంగ కార్యక్రమాల ముందు జరిగే కార్యక్రమం ఆవులను బలిఇవ్వడాన్ని ఉద్ఘాటిస్తుంది. (M.S 1 : 8 : 9 ) "సులగహ" అనగా ఎద్దులను బలి ఇచ్చే సందర్భంలో సైతం పశువధ చేయాలని సూచిస్తుంది.

"శతపత బ్రాహ్మణ" చాలా స్పష్టంగా విశదపరిచే విషయాలలో బ్రాహ్మణులకు ఇచ్చే దానాలు కూడా ఉన్నాయి. "గోదానం" బ్రాహ్మణులకు ఇవ్వడం చాలా సహజ విషయం కాగా, ఏ బ్రాహ్మణుడికైనా వెయ్యి అంతకు ఎక్కువగా గోవులను దానమిచ్చినట్లయితే ఆ బ్రాహ్మణుడు వాటిని వధించవచ్చని, (S.p.r. IV. 5-1, 11-12) "మిత్ర, వరుణ దేవుళ్ళకి మొదటి బలి, ద్వితీయ బలిని మిగిలిన దేవతలందరికి, దేవతల గురువైన బృహస్పతి" మూడవ బలిని ఇవ్వాలని తెలుపుతుంది. అంతేగాక దానం ఇచ్చే గోవుల్లో, 9 ఒంటికన్ను గోవులు, 9 కుంటి గోవులు, 9 పక్షవాతమున్న గోవులు, మరోతొమ్మిది కొమ్ములలో లోపమున్నవి ఉండాలని, దక్షిణ గ్రహించిన బ్రాహ్యణులు వీటిని వధించుకుంటారని కూడా "సద్వంశ బ్రాహ్మణ" గ్రంథం తెలుపుతుంది. (Shad for III, 8.22-24)

అతిధుల గౌరవార్థం ఏర్పరిచే విందులో పెద్ద ఎద్దుని వండి, రాజు లేదా బ్రాహ్మణుడు ఆరగించాలని కూడా "శతపత బ్రాహ్మణ" చెబుతుంది. (S.Br. III 4.1.2) గోవులను ఎద్దులను వధించడాన్ని చాలా విశదంగా ఈ గ్రంథం వివరిస్తుంది. ఆవుమాంసం శరీరానికి సరిపడా బలాన్ని, శక్తినిస్తుందని "యజ్ఞ్యవల్క మహర్షి" వాదించినట్లు సైతం ఈ గ్రంథం తెలుపుతుంది. (S.Br. III 1.2.21)

యజ్ఞయాగాదులలో బలి ఇవ్వడానికి "గోవు" అన్ని విధాలా సరైనా జంతువుగా "మైత్రేయణి సంహిత" స్పష్టపరుస్తుంది. (M.S.I 8.9-10) "అగ్నిషోత్తమ" యాగంలో, ఆవుదూడల బలి "తైత్రియసంహిత" తెలియజేస్తుంది.

"గోపథ బ్రాహ్మణ" గ్రంథంలో బలిఇచ్చేవ్యక్తి గోవు శరీరాంగాలను, పూజా కార్యక్రమాలు నిర్వహించిన పురోహితులకు పంచాలని కూడా తెలియజేస్తుంది. (G. Br. 18) "అగ్నిహోత్ర" ఉత్సవ సమయంలో గోమాంసం సమర్పించుకోవల్సి ఉంటుందని మరో చోట చెప్పడం జరిగింది.

"అధర్వణవేదం" లోనూ "కౌశికసూత్రా"లలో సైతం వివిధ సందర్భాలలో, పెద్దమొత్తంలో గోవులను, ఎద్దులను బలి ఇవ్వడాన్ని చూడవచ్చు. (వివరాలకోసం, "రాజ్‌చద్ర మిశ్రా" హిందీలో రచించిన "అధర్వణ వేదంలో సాంస్కృతిక తత్త్వం" పుస్తకాన్ని పరిశీలించవచ్చు. 1968లో అలహాబాద్‌లో రచింపబడిన ఈ పుస్తకం 88-89 పేజీలలో పై విషయాలుంటాయి.

"గోవికర్త" అనగా (గోవధ), "గవ్యచ్ఛ" అనగా గోవును వధించే వ్యక్తి, "గోసవ" అనగా గోవుని త్యాగం చేయడం మరియు "గోయజ్ఞ" అనగా గోవుని బలిఇవ్వడం, మొదలగు పదాలు వేదాలలో కన్పిస్తాయి. వివిధ సందర్భాలలో, యజ్ఞ యాగాదుల సమయాలలో గోవధ అత్యంత సహజమని, గోమాంసం ఆహారంగా బ్రాహ్మణులు మొదలగు వారంతా స్వీకరించారని పై ఉదంతాలన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఎలాంటి అనుమానాలకు లోనవ్వనివ్వకుండా పేజిలతో సహా ఆధారాలిస్తున్నాయి.

చాలా సందర్భాలలో "వేదాలలో" కన్పించే మరో అంశం "దేవతలను - సంతృప్తి"పరచడానికి పశువులను బలిఇవ్వడం, అందులో గోవులు సైతం ఉ ఒడటం. ముఖ్యమైన / ప్రధానమైన అతిధులకు ఆహారం అందించే సమయంలో "గోఘ్న" అనగా గొడ్డుమాంసంతో చేసిన వంటకం, భోజనంలో ఉండేదని సైతం తెలుస్తుంది.

గోఘ్న" అర్థాన్ని మారుస్తు హిందూత్వ శక్తులు గోలగోల చేస్తున్నాయి. వారిపరిభాషలో సంస్కృత పదాలంకరణలో "గోఘ్న" అనగా గోవును వధించేవారు. (Asth III 4.73)

వేదకాలంలో గోవధను, గోమాంస భక్షణను పురావస్తు శాఖ వారి త్రవ్వకాలు సైతం బలపరుస్తున్నాయి. మీరట్ జిల్లాలోని హస్తినాపుర, బాదున్

జిల్లాలోని "అల్లపూర్", లూధియానా జిల్లాలోని "సాంఘోల్" షహరునాపూర్ జిల్లాలోని "హులుస్"ఈతా జిల్లాలోని "అంత్రాంజేఖేరా" మొదలగు ప్రాంతాలలో బయల్పడ్డ గోవుల, ఎద్దుల ఎముకలు, అవశేషాలు తెలియజేస్తున్నవి. ప్రజలు గోవులను ఆహారం కోసం ఉపయోగించారు, చాలా బలవర్ధకమైన ఆహారంగా దానిని స్వీకరించారు. ఈ ఎముకల అవశేషాలని మృణ్మయపాత్రలలో భద్రపరచబడి దొరికాయి. ఇది వేదాలు రచింపబడిన కాలంగా పురాతత్త్వ శాస్త్రవేత్తలు భావిస్తారు.

క్రీ॥పూ॥ 6 నుంచీ 4వ శతాబ్దాల మధ్య గోబలి, గోమాంస భక్షణ సమాజంలో ఉన్నట్లు "పాళీ" పత్రాలు సైతం తెలియపరుస్తున్నాయి. "మజ్జహిమనికాయ" లో గోవధలో నిపుణులయిన పనివాళ్లను ప్రస్తావిస్తారు. (M. N: 153). వేలకొలది గోవులను బలియివ్వడాన్ని (STP-VIIL.I. 154) "సుత్తాని పధ" లో చూడవచ్చు.

మరో పాళీ పత్రంలో "ఇక్ష్వాకుమహారాజు వందల కొలది ఆవులను వధించినట్లు, వాటి (కొమ్ములను వంచి, బలి ఇచ్చినట్లు" సైతం "బ్రాహ్మణ ధమ్మిక సుత్త" I. 4.25లో కనిపిస్తుంది.

పైన కనిపించిన దృష్టాంతాలన్నీ విస్పష్టంగా అందించే ఆధారాలు ఏమనగా ప్రాచీన భారతదేశంలో గోవధ, గోమాంస భక్షణ అత్యంత సహజమని అయితే RSS - BJP మూకలు, చరిత్రను వక్రీకరిస్తూ అవాకులూ – చెవాకులూ పేలుతూ, మత సామరస్యాన్ని దెబ్బతీస్తూ, ప్రజల మధ్య మత కలహాలను కలిగిస్తున్నారు.

వేదకాలం చివరి శతాబ్దాలలో క్రమానుగతంగా గోవధ క్షీణించింది. దీనికి ప్రధాన కారణం పశుపోషణ నుండి వ్యవసాయ సంబంధ కార్యకలాపాలకు క్రీ.పూ 7వ శతాబ్దం కాలంలో మారడం. ఇనుప వస్తువులు తయారుకావడం. 'మొన' గలిగిన నాగళ్లు ఇనుముతో తయారు చేయబడటం, వ్యవసాయ క్షేత్రాలలో, పనులలో, ఎద్దులనుపయోగించడం సామాన్యంగా మారిపోయింది. ఎప్పుడైతే వ్యవసాయ సంబంధ పనులకు పశువులను వినియోగించడం ఆరంభమయ్యిందో, అప్పుడే క్రమంగా గోవధ తగ్గుముఖం పట్టింది. బ్రాహ్మణ, బౌద్ధ, జైన సంబంధ

గ్రంథాలలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. "శతపత బ్రాహ్మణ (Paet I, Chapter 1–3, 6–7) లో గో మాంసాన్ని దేవుళ్లకు అర్పించడానికి బదులు, వరిధాన్యాన్ని అర్పించమని కోరడం కనిపిస్తుంది. పూజా కార్యక్రమాలలో, వ్యవసాయ ఫలాలను అర్పించడం గురించి ప్రధమంగా ఇందులోనే కన్పిస్తుంది. "బహ్మాందమికసుత్త"లో (1974లో వారణాశి లో ప్రచురించబడిన బౌద్ధమతానికి సంబంధించిన పత్రాల 12వ అధ్యాయంలో) "పశువులను పరిరక్షించాలని బుద్ధుడు" కోరినట్లుగా తెలుస్తుంది.

పూర్వకాలంలో ఆదర్శప్రాయమైన బ్రాహ్మణులను గూర్చి ఉటంకిస్తూ "పూజాది కార్యక్రమాల సమయంలో పశువులు కూడా ఉండేవని, వాటి ముందు బలులు ఇచ్చేవారు తప్ప గోవులను వధించే వారు కాదని," "మన తల్లి దండ్రుల్లాగా, తోడబుట్టిన వారిలాగా, రక్తసంబంధీకులు లాగా, పశువులు మనకు మంచి మిత్రులు, వాటి సంరక్షణ వలన మొక్కలు ఎదుగుతున్నాయని" "పశువులు, మరీ ముఖ్యంగా గోవులు, మానవ జాతికి ఆహారాన్ని అందించడమే గాక, అందాన్ని, ఆనందాన్ని, శక్తినిస్తాయని" సైతం పేర్కొనబడింది. అంతేగాక, ఈ సత్యాన్ని తెలుసుకోవడం వలన, బ్రాహ్మణులు గోవులను వధించడం మానేసారని సైతం పేర్కొన్నారు.

జైన గ్రంథం "ఉత్తరాధ్యానసుత్త" (Chapter IV. 17. 15–19) ప్రకారం, క్రీ.పూ5వ శతాబ్దానికి పూర్వం "పశువులను వధించడం, పాపకర్మంగా" ప్రకటించడం జరిగింది. ఈ పరిణామాలు, ఉదంతాలు అన్ని సమగ్రంగా పరిశీలిస్తే మతపరంగా, సామాజిక అవసరాల పరంగా, కాలానుగతంగా ఆర్ధిక వ్యవస్థలు మార్పులు తప్ప, ఎక్కడా గోవధను నిషేధించలేదు. గోమాంస భక్షణ చేయకూడదని ప్రకటించలేదు. అయినప్పటికీ గోవధ ఎప్పుడూ ఆగలేదు. పాణిని వ్రాసిన వ్యాకరణ గ్రంథం, అష్టాద్యాయ స్పష్టంగా తెలియజేస్తున్నది. పాణిని వ్యాకరణం అధికారిక వ్యాకరణ గ్రంథం అని చెప్పవచ్చు.